ఈనాడు
ఎన్ఆర్ఐ

# అమెరికాలో 'గాంధీ పీస్ వాక్'



డాలస్ : మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని అమెరికాలోని మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో 'గాంధీ పీస్ వాక్' చేపట్టారు. ధవళ వస్త్రాలు ధరించి వందలాది మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాత్మాగాంధీ మనుమరాలు అర్చనాప్రసాద్ ఆమె భర్త హాజరయ్యారు. ఎంజీఎంఎన్‌టీ డైరెక్టర్ షబ్మం మొద్గిల్, కార్యదర్శి రావ్ కల్వాల వారికి స్వాగతం పలికారు. కో-ఛైర్ పర్సన్ ఇందురెడ్డి మందాడి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి పూనుకున్నందుకు ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్‌టెక్సాస్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎంజీఎంఎన్‌టీ అధ్యక్షుడు డా.ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన అర్చనాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యూఎస్‌ఏలో అతిపెద్ద గాంధీమెమోరియల్‌ను స్థాపించినందుకు ప్రసాద్ తోటకూరకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం శాంతికపోతాలను ఎగురవేశారు. యోగా కోఆర్డినేటర్ విజయ్ ఆధ్వర్యంలో శాంతినడక నిర్వహించారు. తరువాత ఎంజీఎంఎన్‌టీ ప్రత్యేక సావనీర్‌ను అర్చనా ప్రసాద్ చేతులమీదుగా విడుదల చేశారు. గాంధీ స్మారకంగా డీఎఫ్‌డబ్ల్యూ-టీఎక్స్ యాప్‌ను కల్పనా భాటియా విడుదల చేశారు. గాంధీ జీవితంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలు అంశుజైన్, ఇరెన్ అమీనా, తయ్యబాఅలీ జూనియర్ కేటగిరీలో అర్జాసింగ్, అమీనా సిక్కా, ఆశ్రిత ఆదిభట్లలకు బహుమతులు అందజేశారు. ఇర్వింగ్ మేయర్ బెత్ వాన్ డ్యూనే పంపిన సందేశాన్ని ప్రసాద్ తోటకూర చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎన్‌టీ కార్యదర్శి బీఎన్, ఎంజీఎంఎన్‌టీ కో-ఛైర్ పీయూష్ పటేల్, తయ్యబ్ కుందన్‌వాలా, సల్మాన్ ఫర్షోరి, జాక్ గోద్వాని, జాన్ హెమండ్... తదితరులు పాల్గొన్నారు.

